షాద్‌నగర్‌టౌన్ : క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చేవెళ్ల లోని క్యాంప్ ఆఫీసులో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై జాతీయ జెండా కు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి



ఆమనగల్లు : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ముప్పన్నెల మురిపెం..

■ ఘనంగా పంద్రాగస్టు ■ జాతీయ జెండాలను ఎగురవేసి జెండా వందనం చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

బాటసింగారం రైతు సేవా సహకార సంఘం భవనంపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్మన్ భరత్ కుమార్ యాదవ్



షాద్‌నగర్‌టౌన్ : 20వ వార్డు గంజ్‌రోడ్డులో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్

కడ్తాల్ : మండల కేంద్రంలో జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

జిల్లాలోని ఆయా మండలాల పరిధి గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ పార్టీల నేతల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. అనంతరం వివిధ పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల స్వాతంత్ర సమరయోధుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. పలుచోట్ల జాతీయ జెండాలతో విద్యార్థులు ర్యాలీలు చేపట్టారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువ జన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తేతెలంగాణ

కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్

కొత్తూరు ఎంపీడీవో కార్యాలయంలో..

కడ్తాల్‌లో వివిధ వేషధారణలతో చిన్నారులు



చేవెళ్ల రూరల్ : దేవునిఎర్రవల్లి గ్రామంలో పాల్గొన్న రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి

ఇబ్రహీంపట్నంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌రెడ్డి



ఆమనగల్లు జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న జడ్జీ కాటం స్వరూప

పెద్దఅంబర్‌పేటలోని మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో పాల్గొన్న చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణారెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి తదితరులు

షాబాద్: షాబాద్ మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో అపర్ణ

మొయినాబాద్ : తోలుకట్టలోని చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినుల నృత్యాలు

షాద్‌నగర్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

యాచారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో నరేందర్ రెడ్డి

యాచారం : ఝాన్సీ రాణి వేషధారణలో చిన్నారి

చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో హిమబిందు

కడ్తాల్ : ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న మండల ప్రత్యేకాధికారి రామేశ్వరిదేవి

తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కొత్తకుర్మ సత్తయ్య

షాద్‌నగర్‌లో...

షాబాద్: షాబాద్ పోలీస్ స్టేషన్ లో జెండా ఎగురవేసి జెండా వందనం చేస్తున్న సీఐ కాంతారెడ్డి

కాలనీల్లో రోడ్లను నిర్మించాలి

తుర్కయాంజాల్, ఆగస్టు 15 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ రాజ్ రంజిత్ కాలనీ నుంచి ఇతర కాలనీలకు అనుసంధానంగా రోడ్డు ను వేయాలని కోరుతూ కమ్మగూడ శివాజీనగర్, అన్నపూర్ణకాలనీ వాసులు గురువారం తుర్కయాంజాల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఒక కాలనీ నుంచి మరొక కాలనీకి అనుసంధానంగా రోడ్లను అభివృద్ధి చేస్తే ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. రాజ్ రంజిత్ కాలనీ నుంచి ఇతర కాలనీలకు వెళ్లడానికి వీలుగా కాలనీ వాసులు ఏర్పాటు చేసిన ప్రహరీని తొలగించి అన్ని వైపులా నుంచి అనుసంధానంగా రోడ్లను వేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

హిందువులకు భద్రత కల్పించాలి

షాబాద్, ఆగస్టు 15: బంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రత కల్పించాలని షాబాద్ మండల హిందూ ఐక్యవేదిక సభ్యులు అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో బంగ్లాదేశ్‌లో హిందువులు, సిక్కులు, ఇతర మైనార్టీల మతపరమైన ప్రదేశాలు, వ్యాపార సంస్థలు, ఇండ్లు కూడా దాడికి గురైనట్లు తెలిపారు. హిందువుల భద్రత, మానవ హక్కుల పరిరక్షణ కోసం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఈ నెల 17న షాబాద్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు గూడెం రమేశ్, కృష్ణ యాదవ్, కిరణ్, శ్రీధర్ రెడ్డి, నారాయణ, మహేందర్, సూర్య, ప్రకాశ్, బాల్‌రాజ్, శ్రీశైలం పాల్గొన్నారు.

రేషన్ కార్డుదారులందరికీ బియ్యం పంపిణీ

రాగన్నగూడ పాటిగూడలో సబ్ డివిజన్ రేషన్ దుకాణం ప్రారంభం

తుర్కయంజాల్, ఆగస్టు 15: రేషన్ కార్డుదారులందరికీ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం అందజేయాలని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అన్నారు. గురువారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడ పాటిగూడలో యువజన సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన పౌర సరఫరాల రాగన్నగూడ సబ్ డివిజన్ దుకాణాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె పలువురు రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉదయశ్రీ, నాయకులు గోపాల్ రెడ్డి, పెంటారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆర్.అంజయ్య గురువారం రూ.లక్ష విరాళంగా ప్రధానోపాధ్యాయుడు రామారావుకు అందజేశారు.

చేవెళ్ల రూరల్, ఆగస్టు 15

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల మండల పరిధిలోని హస్తేపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్థానిక నాయకుడు కిష్టాపురం హరీశ్వర్ నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

- చేవెళ్ల రూరల్, ఆగస్టు 15

పేదలను అన్ని విధాలా ఆదుకుంటాం

కడ్తాల్, ఆగస్టు 15: పేదలను అన్ని విధాలా ఆదుకుంటామని ట్రస్ట్ అధినేత, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ గురువారం రాధాకృష్ణ జయంతి సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. గాన్గుమార్లతండాలో చేపట్టిన హన్‌మాన్ ఆలయానికి రూ.1,01,000, తుల్జాభవాని ఆలయానికి రూ.51 వేలు, సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత ఆలయానికి రూ.51 వేలు, రావిచేడ్ గ్రామంలోని ఎల్లమ్మతల్లి దేవాలయానికి రూ.51 వేలు, మక్తమాదారం గ్రామంలోని మైసమ్మ తల్లి ఆలయానికి రూ.51 వేలు విరాళం అందజేశారు. అదే విధంగా రేఖ్యాతండా పంచాయతీలో బాధిత కుటుంబాలకు రూ.15 వేలు, అన్మాస్‌పల్లి, పోచమ్మగడ్డతండాలో ఐదు వేల చొప్పున 10వేలు, మక్తమాదారం గ్రామంలో రూ.25 వేలు, ముద్విన్ గ్రామంలో రూ.20 వేలు, ఏక్వాయిపల్లి గ్రామంలో రూ.70 వేలు, మండల మహిళా సమాఖ్య భవనానికి 40 కుర్చీలు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పరమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరయ్య, సేవ్యానాయక్, వెంకటయ్యయాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లాయక్‌అలీ, హరిచంద్‌నాయక్, సాయిలు, సులోచన, గోపాల్, వసంత, మంజుల, చంద్రమౌళి, రాఘవేందర్, నర్సింహ, పాండు, రాములు, రామకృష్ణ, బాలకృష్ణ, జమీర్, రమేశ్, యాదయ్య, వినోద్, మహేశ్, కృష్ణయ్య, శ్రీకాంత్, కోట్యా, లక్ష్మణ్, కుమార్, గోపాల్, ముత్యాలు, భిక్షపతి, మహేందర్, జనీల్, చందు, యాదగిరి, మల్లేశ్, వెంకటేశ్, సాధిక్ పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న రాధాకృష్ణ ట్రస్టు చైర్మన్ దశరథ్‌నాయక్